సామజిక న్యాయ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే

- తిరుపతి ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర - తిరుపతి: సమాజంలో అన్ని వర్గాల ప్రజల సమానత్వాన్ని కాంక్షించి సమస మాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అన్నారు. నేడు మహాత్మా జ్యోతిరావు పూలే గారి 197వ జయంతి సందర్భంగా తిరు పతి బాలాజీ కాలనీలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసి, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి అని కొనియా డారు. వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, మహాత్మా పూలే కార్యాచరణ మహోన్నతమైనదని, కుల,లింగ వివక్షకు తావు లేకుండా అందరికీ విద్య, సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే విశ్వాసాన్ని నమ్మిన గొప్ప మేధావి అని ఆయన అన్నారు.

పూలే వారసులవుదాం : సిపిఐ , సీపీఎం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి :సమాజంలోని అస్పృశ్యతలను, అంటరానితనాన్ని, మనువాద నిర్మూలనకు అవిరామం పాటుపడ్డ మహాత్మా జ్యోతీ రావు పూలే వారసులుగా నేటితరం యువత మసులుకోవాలని సీపీఎం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో మంగళవారం సీపీఎం, సిపిఐ ఆధ్వర్యంలో జ్యోతీ రావు పూలే 196వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పూలే లాంటి ఎందరో మహోన్నతులు అంటరాని తనాన్ని రూపు మాపేందుకు, స్త్రీ పురుష సమానత్వం, సామాజిక మార్పు కోసం ప్రాణాలొడ్డినా కూడా నేటికీ మన దేశంలో మనువాద ఛాయలు పొడసూపుతుండటం నిజంగా సిగ్గు చేటన్నారు. కుల, మతత త్వ రాజకీయాలకు పాలకులు ఆజ్యం పోయడం వల్లే నేటికీ సమాజంలో సామాజిక అస్పృశ్యతలు దర్శనమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటినీ కూకటి వేళ్ళతో సహా పెకలించాలంటే ప్రతి ఒక్కరిలో పూలే ఆశయాలు పురుడు పోసుకోవాలన్నారు. సిపిఐ నాయకులు జనమాల గురవయ్య, గోపి, సీపీఎం నాయకులు గంధం మణి, పెనగడం గురువయ్య, కుమార్, కుప్పమ్మ, వెలివేంద్రమ్, అన్వర్ బాషా, ఈశ్వరయ్య, ఈశ్వర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలో ప్రతి కుటుంబానికి లబ్ధి

- గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేడు: రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా ఈ నాలుగేళ్లలో ప్రతి కుటుంబానికి ఆర్థికలబ్ధి చేకూర్చినట్టు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గుర్తు చేశారు.సోమవారం సత్యవేడు పట్టణంలోనే గ్రామ సచివాల యం వన్ పరిధిలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధ్యక్షతన వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథులుగా ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి,సురుటు పల్లి ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి,సచివాలయ మండల కన్వీనర్ బొప్పన సోమశేఖర్ తదితరులు హాజరయ్యా రు.ఈ సందర్భంగా బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమ సభలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్రంలో కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. వైయస్ఆర్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన ప్రజల ముంగిట్లోకి తీసుకెళ్లామన్నారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు ధీటుగా తీర్చిదిద్దేందుకు నాడు నేడు పథకం ద్వారా రూపు రేఖలు మార్చడం జరిగిందన్నారు.కార్పొరేట్ తరహా విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వ బడులలో విద్యార్థులకు అన్ని వసతులను కల్పించినట్టు ఆయన గుర్తు చేశారు.ఒకపక్క సంక్షేమం మరోపక్క అభివృద్ధి కళ్ళకు కట్టినట్టు కనిపిస్తున్నట్టు గుర్తు చేశారు.మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆసరా పథకం అమలు జరుగుతున్నట్టు చెప్పారు.వీటినే మరింత విస్తృతస్థాయిలో తీసుకెళ్లాలంటే జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా గృహ సారథులు,సచివాలయ కన్వీనర్లు సమన్వ యంతో పనిచేయాలన్నారు .సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా ప్రతి కుటుంబంలో భవిష్యత్తు అవసరాలు తీరుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.అందువల్ల ఈసారి ముఖ్యమ ంత్రిగా జగన్మోహన్ రెడ్డిని అధికారంలో కూర్చోబెట్టడానికి సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు.అంతకుమునుపు బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోకి చేరుకోగానే ఎమ్మెల్యే ఆదిమూలంకు స్థానిక ప్రజాప్రతినిధులు,పలువురు పార్టీ శ్రేణులు,అధికార యంత్రాంగం ఘనంగా స్వాగతం పలికారు. పలువురు డ్వాక్రా మహిళలు ఎమ్మెల్యేపై పూల వర్షం కురిపిం చారు.తదనంతరం 14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పాఠశాల ప్రహరీ గోడకు సంబంధించి రేవటి కట్ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బీసీ కాలనీ,విడోస్ కాలనీ,ఎస్టి కాలనీ,ఎన్టీఆర్ నగర్, తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను ఆరా తీసి కరపత్రాలను లబ్ధిదారులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై పురుషోత్తం రెడ్డి,తహసిల్దార్ సుబ్రహ్మణ్యం,పంచాయతీ రాజ్ డఈ మధుసూదన్, ఎంఈఓ రవి,ఐసిడిఎస్ అధికారిని దేవ కుమారి,వైయస్ఆర్ క్రాంతి పదం ఏపిఎం స్వర్ణలత,ఉపాధి ఏపీవో లోకమ్మ, హౌసింగ్ ఏఈ వెంకటసుబ్బయ్య,వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి, నాగలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంశి కృష్ణ రెడ్డి, ఎంపిటిసి బాలయ్య,సరవన, సర్పంచులు రూబెన్, గోవింద్ స్వామి, శేఖర్, రవి రెడ్డి, మునిస్వామి, వైయస్ఆర్సీపీ నేతలు గురు ప్రసాద్, మునికృష్ణయ్య, సచివాలయ కన్వీనర్ గోవింద్ స్వామి,చిన్నబ్బ,ఆనంద్ రెడ్డి ఎంపీ రవి, రమణ, గురునాథం,పునీత్ కుమార్,రాబర్ట్, రాబిన్, శ్రీరాములు రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, ఢిల్లీ బాబు, పరంధాం, రాజశేఖర్ రెడ్డి, వెంకటేశులు, సురేష్ కుమార్, శ్రీధర్ రెడ్డి, శేఖర్ బాబు, ఆరూరు శేఖర్, కమల్, అజిత్, సురేంద్ర, పలువురు డ్వాక్రా మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

కుల వ్యవస్థను పెకలించిన ఉద్యమాల ఆద్యుడు మహాత్మా జ్యోతిరావుపూలే

- జగన్ సర్కార్‌లో సామాజిక న్యాయం ఎండమావే..

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ ప్రాంతంలోని శ్రీ మహాత్మా జ్యోతిరావుపూలే 196 వ జయంతి సందర్భంగా చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో కొనియాడిన చిత్తూరు పార్లమెంటరీ బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి ప్రముఖ సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త, కుల వివక్షకు వ్యతిరేకంగా నాలుగు దశాబ్దాల పాటు సామాజిక మహోద్యమం నడిపి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం, అణ గారిన వర్గాల కోసం ఉద్యమించడమే కాక కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెకలించిన ఉద్యమాలకు ఆద్యుడు శ్రీ మహాత్మా జ్యోతిబాపూలే అని తెదేపా చిత్తూరు పార్లమెంటరీ బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి కొనియాడారు.వైసీపీలో జగన్ రెడ్డి పాలనలో సామాజిక న్యాయం ఎండమావేనని ఆయన స్పష్టం చేస్తూ మంత్రివర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లకు 70 శాతం అవకాశాలు కల్పించామని చింతామణి శ్రీరంగనీతులు, ఉత్తర కుమార ప్రగల్భాలు పలికే వైసీపీ నేతలు అగ్ర కులాలను రాజ్యాంగేతర శక్తులుగా పెట్టి బడుగు బలహీన వర్గాలను, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను రాజకీయంగా అణగదొక్కడం వాస్తవం కాదా? అని ఆయన నిలదీశారు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ సామాజిక న్యాయం పాటించే ఏకైక పార్టీ తెలుగుదేశం అని, ఏకైక నాయకుడు చంద్ర బాబు నాయుడు అని స్పష్టం చేశారు యమ్.ఎల్. సి శ్రీ దొరబాబు ఈ సందర్భంగా మాట్లాడు తూ జ్యోతిబాపూలే ఆశయాలకు, ఆదర్శాలకు అనుగుణంగా నందమూరి తారక రామారావు తెలు గుదేశం పార్టీని స్థాపిస్తే, దానిని నారా చంద్రబాబునాయుడు కొనసాగించి బడుగు, బలహీన వర్గాలు,బీసీల అభ్యున్నతికి, వారి ఎదుగుదలకు ఎనలేని కృషి చేశారని ఆయన ప్రశంసిం చారు.బీసీ లకు రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించడంతోపాటు, బీసీ వర్గాలకు చెందిన ఎందరో సామాన్యులను సైతం మంత్రులుగా, అగ్రనేతలు గా ఎదిగినట్లు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, దీని కోసం నాడు ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారని, నేడు చంద్రబాబునాయుడు దానిని వంద శాతం కొనసాగిస్తూ బీసీల పక్షపాతిగా నిలిచారని ఆయన కీర్తించారు మాజీ మేయర్ కటారి హేమలత మాట్లాడుతూ కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి,మహిళలు కూడా విద్యనభ్యసించాలని పోరాడి మహిళలకు ప్రత్యేక స్కూల్స్ ఏర్పాటు చేసినటువంటి ఘనత జ్యోతిరావు పూలే అని బడుగు బలహీన వర్గాలకు ఆనాడే జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్ కల్పించాలని బ్రిటిష్ ప్రభుత్వం పైన పోరాడినటువంటి మహా మేధావి సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కాజూరు బాలాజీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారికత కల్పనకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అలాంటి మహనీయుని జయంతి జరుపుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్ , చిత్తూరు పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజు చిత్తూర్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్, నగర బీసీ సెల్ పార్టీ అధ్యక్షులు శంకర్,రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ వినాయక గౌండర్, మొదలియార్ల సాధికార కమిటీ కన్వీనర్ త్యాగరాజన్, చిత్తూరు మాజీ డిప్యూటీ మేయర్ సుబ్రీ,ముదిరాజ్, ఈడిగ పార్లమెంట్ సాధికార కమిటీ కన్వీనర్లు ఉమాపతి, బూస నాగరాజుగౌడ్, క్రిస్టియన్ జిల్లా అధ్యక్షులు మేసాక్ ,చిత్తూర్ నగర తెలుగుత అధ్యక్షులు యువరాజ్, నగర నగర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శివ, జిల్లా మీడియా కోఆర్డినేటర్ మురగ, జిల్లా టి.ఎన్.టి.యు.సి. సమన్వయ కార్యదర్శి పం దారం మణి, పండారం మహేష్,గోపి, గోపాలకృష్ణ,ధరణి,శీను,చిత్తూరుమండల పార్టీ అధ్యక్షులు శశికర్ బాబు, చిత్తూరు నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులురాజా ,చిత్తూర్ రూరల్ పార్టీ ప్రధాన కార్యదర్శి రఘు,గిరి, మురుగ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

సిపిఐ చిత్తూరు, తిరుపతి జిల్లాల కార్యదర్శులు ఎస్.నాగరాజు, పి.మురళి

విశాలాంధ్ర -చిత్తూరు: మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతిని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో చిత్తూరు పి.సి.ఆర్ కాలేజీ దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు ,తిరుపతి జిల్లా కార్యదర్శి పి. మురళి లు మాట్లాడుతూ భారతదేశంలోనే మహాత్మా అని పిలవబడిన మొదటి వ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు. వెనుకబడిన కులాలకే కాకుండా అట్టడుగు బలహీన వర్గాల కోసం సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు .మహిళల కోసం మొట్ట మొదటగా పాఠశాల ను ఏర్పాటు చేస. మహా వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే భార్య సతీమణి సావిత్రిబాయి పూలే అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు దళితులపై , ముస్లిం ,క్రిస్టియన్ , బీసీలపై దాడులను ప్రభుత్వం అరికట్టాలని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి.సి. గోపీనాథ్, పార్టీ నాయకులు కే.మణి, దాసరి చంద్ర ,ఏ .సత్యమూర్తి , బి. ఆరుముగం, పి.రఘు, కే. రమాదేవి , కే.ప్రియా తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబా పూలే

- తెలంగాణ సాహిత్య అకాడమి అధ్యక్షులు గౌరిశంకర్

విశాలాంధ్ర- తిరుపతి : బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే అని తెలంగాణ సాహిత్య అకాడమి అధ్యక్షులు శ్రీ గౌరిశంకర్ అభివర్ణించారు. మహాత్మ జ్యోతిబా పూలే 196వ జయంతి ఉత్సవం మంగళ వారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ గౌరిశంకర్ మాట్లాడుతూ, మహారాష్ట్రలో మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన జ్యోతిబాపూలే వర్ణ వ్యవస్థతో కునారిల్లుతున్న సమాజానికి సంస్కారం నేర్పారని కొనియాడారు. అణగారిన వర్గాల ఎదుగుదలకు విద్య సరైన ఆయుధమని భావించి పాఠశాలలు నెలకొల్పారని, స్త్రీ విద్యను ప్రోత్సహించారని, బాల్య వివాహాలను వ్యతిరేకించి, వితంతు పునర్వివాహానికి నాంది పలికారని వివరించారు. అన్ని వర్గాల వారికి విద్య, ఉపాధి, రాజకీయాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని వివరించారు.కాకినాడకు చెందిన జర్నలిజం అధ్యాపకులు శ్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ వెనకబాటు, కులతత్వం తదితర అనేక కారణాల వల్ల భారతీయ సమాజం ఇతర సమా జాల కంటే సంక్లిష్టమైందన్నారు. గౌతమ బుద్ధుడు మొట్టమొదట్టి సామజిక విప్లవకారుడని, తరువాతకా లంలో మహాత్మ జ్యోతిబాపూలే సామజిక విప్లవకారుడిగా అవతరించి బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, నిమ్న వర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్య అవసరమని ఆనాడే గుర్తించి విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని వివరిం చారు. స్వాతంత్ర్యోద్యమానికి ముందు సాంఘిక సంస్కరణోద్యమం ద్వారా సమాజంలోని వివిధ రుగ్మతల ను రూపుమాపేందుకు పూలే విశేష కృషి చేశారన్నారు.బహుజన సమాఖ్య సంఘటన అధ్యక్షులు, విఆర్ఎస్ తీసు కున్న ఐఆర్ఎస్ అధికారిణి శ్రీమతి ప్రీత హరిత్ మాట్లాడుతూ, పూలే భారతదేశంలో మహోన్నత సంఘసంస్కర్త అని, పూలే దంపతులు సమాజం కోసం తమ జీవితాన్ని త్యాగం చేశారన్నారు. పూలే తన భార్య సావిత్రి బాయికి విద్యాబుద్ధులు నేర్పించి మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచిపోయేలా చేశారని చెప్పారు. ఆమె స్ఫూర్తితోనే ప్రస్తుతం మహిళలు ఉన్నత విద్యావంతులై అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఎందరో మహా నుభావులు పూలేను తమ గురువుగా భావించారన్నారు.ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు స్నేహలత, లోక నాథం,ఆనందరాజు, జగదీశ్వరి,అశ్వినిఆస్పత్రిమెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుసుమ కుమారి, ఈఈ మనో హరం,ఎస్‌సి,ఎస్టీ,బీసీయూనియన్‌నాయకులు,ఇతరఅధికారప్రముఖులు,టీటీడీఉద్యోగులు,సిబ్బందిపాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీని ఆదరించండి: బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజైన మంగళవారం ఆయన తొట్టంబేడు మండలం ఇలగనూరులో పర్యటించారు. ఈ గ్రామ ప్రజలు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సుధీర్ రెడ్డితో స్థానికులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమ గ్రామంలో కనీసం ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదన్నారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కనీసం ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప... వైసీపీ వారు చేసింది శూన్యమన్నారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో ప్రతి గ్రామానికి రోడ్లు నిర్మించారన్నారు. పేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇచ్చారన్నారు. ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకులు నిర్మించారన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులు అన్నీ తెలుగుదేశం హయాంలోనివేనని ఆయన చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇసుక, మట్టి వంటి సహజ వనరులు దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. వైసీపీ వారు ఏమి అభివృద్ధి చేశారో బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. అభివృద్ధి కావాలంటే 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఆశీర్వదించాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే తన తండ్రిలా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు, చెంచయ్యనాయుడు, రావిళ్ల మునిరాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దారు రూప్ చంద్‌కు పూర్తి బాధ్యతలు

- శ్రీకాళహస్తి తహసీల్దారు జరీనా బేగం బదిలీ
- అక్షర సత్యమైన విశాలాంధ్ర కథనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విశాలాంధ్ర కథనం అక్షర సత్యమైంది. శ్రీకాళహస్తి తహసీల్దారు జరీనాబేగంను కలెక్టరే టుకు బదిలీ చేస్తూ తిరుపతి కలెక్టరు వెంకట్రమ ణారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె స్థానంలో శ్రీకాళహస్తి డిప్యూటీ తహసీల్దారు రూప్ చంద్ కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాలాంధ్రలో మంగళవారం 'శ్రీకాళహస్తి తహసీల్దారు జరీనాబేగం పై బదిలీ వేటు' అనే శీర్షికన కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. అధికార పార్టీ నేతల ఒత్తిళ్ల నేపథ్యంలో జరీనా బేగంను ప్రాధాన్యత లేని కలెక్టరేట్ కు బదిలీ చేశారనే ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఏది ఏమైనా అకస్మాత్తుగా జరీనా బేగంను బదిలీ చేయడం చర్చనీ యాం శంగా మారింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికార పార్టీకి అనుకూలంగా లేని మరికొంతమంది అధికా రులపై కూడా త్వరలోనే బదిలీ వేటు పడే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణపరిధిలో మహాత్మ జ్యోతిరామ్ పూలే 196వ జయంతి ఉత్సవా లను నాయకులు ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు,పార్టీనాయకులుతో కలిసి, పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా అక్కడికి విచ్చేసిన కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,భారతదేశ ప్రజల మంచి కోరిన నిజమైన మహనీయుడు మన మహాత్మా జ్యోతీ రామ్ పూలే అనిఅన్నారు. అట్టడుగు వర్గాలకు అక్షరదానం చేసిన మనసున్న మహాత్మా మన జ్యోతీ భాపూలే అనితెలిపారు.ఆమహనీయుని జయంతి నిజంగా మానవాళికి మరువలేని గుర్తుక అనిఅన్నారు.సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు.

కోటలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-కోట: మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు శతజయింతి ఉత్సవాలు కోటలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నెల్లూరు నారాయణ వైద్యశాలకు చెందిన వైద్యులచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గూడూరు మాజీ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీ రామారావు యుగపురుషుడని చరిత్ర ఉన్నంతకాలం పేద ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువ రానివన్నారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో 300 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం సర్పంచ్ మధు యాదవ్,వలగాటి భాస్కర్ రెడ్డి ఎంపీటీసీలు షంషుద్దీన్, నారాయణ,సురేష్,తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు జలీల్ అహ్మద్,నౌషాద్,బాబు నాయబ్ రసూల్, చంద్రశేఖర్,వెంకటకృష్ణయ్య, మర్రి అనిల్,మస్తాన్ సాహెబ్, పోలమ్మ,సౌజన్యతదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి పనికల్పించడమే ఉపాధిహామీ పథకం లక్ష్యం

: పీడీ గంగాభవాని

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రతి ఒక్కరికి పనికల్పిండమే మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ధ్యేమని పీడీ గంగాభవాని అన్నారు. మంగళ వారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన సామాజిక తనిఖీ బహిరంగ సమావేశంలో డ్వామా పీడీ మాట్లాడుతూ.. 2012 సంవత్సరంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. మండలంలో ఆశక్తి కలిగి వారికి ఉపాధి కల్పించడం వల్ల వలసలను నివారించ వచ్చున్నారు. గ్రామాల్లో క్షేత్ర స్థాయి సిబ్బందికి ఇచ్చిన టార్గెట్ను విధిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే మండల వ్యాప్తంగా నిర్వహించిన పనులలో ఎక్కడ అవతవకలు జరగ కుండా ఉపాధి హామీ పనులు చేపట్టిన ఎంపీడీవో మోహనమురళీ ఏపీవొ జాహ్నవిని అభినందించారు. అనంతరం ఉపాధిహామీలో భాగంగా చింతతోపు ఎస్టీకాలనీ వద్ద సప్లైబానల్ పరిశీంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారిణి భాగ్యలక్ష్మి, ఏపీడీ శోభన్ బాబు, రాష్ట్ర పరిశీలకులు(ఎస్ఆర్పీ) రామారావు మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ, లోకనాధనాయుడు. ఎంపీటీసీ దేశమ్మ పలువురు పాల్గొన్నారు.

ప్రజాసేవే ఎన్ సీఆర్ సీ పరమార్థం

-ఏపీ డిప్యూటీ చైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజా సేవే జాతీయ వినియోగ దారుల హక్కుల కమిషను పర మార్థమని ఆ కమిషను రాష్ట్ర డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. ఎన్ సీఆర్ సీ జాతీయ అధ్యక్షులు ఎంవీఎల్ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు యల్లంపాటి కోటేశ్వరబాబు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలం అరవకొత్తూరు, అక్కుర్తి, ముచ్చివోలు, మంగళపురి సచివాలయాల వద్ద మంగళవారం 'మేలుకో వినియోగదారుడా మేలుకో' గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ... వ్యాపారుల చేతుల్లో మోసపోతున్న వినియోగదారులకు సేవ అందించాలనే ప్రధాన ఆశయంతో ఎంవీఎల్ నాగేశ్వరరావు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఏర్పాటు చేశారన్నారు. ఆన్ లైన్ మోసాలు కానీ... నిత్యావసర సరుకులు, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు ఇలా ఏ రకం వస్తువు కొనెగోలు చేసినా వినియోగదారులు మోసపోకూడదన్నదే తమ ఆశయం అన్నారు. ఎవరైనా వ్యాపారులు మోసం చేసినా... అధిక ధరలకు విక్రయించినా... గోడప త్రికలో ఉన్న ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. తమకు సమాచారం వచ్చిన వెంటనే వినియోగదారులకు న్యాయం చేయడానికి అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. అవసరం అయితే న్యాయపరంగా కూడా పోరాటం చేస్తామన్నారు. ఎన్ సీఆర్ సీ దేశ వ్యాప్తంగా సుమారు 24 రాష్ట్రాల్లో ఇలాంటి రకమైన సేవలు అందిస్తోందని ఈ సందర్భంగా కోటేశ్వరబాబు గుర్తు చేశారు. శ్రీకాళహస్తి ప్రాంతంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ సీఆర్ సీ అనేక సేవా కార్యక్రమాలు అంది స్తోందన్నారు. ఈ సేవలు ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరుకున్నారు. తమ ప్రతినిధులు అన్ని వేళలా అందుబాటులో ఉంటారని కోటేశ్వరబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో అక్కుర్తి సర్పంచ్ కృష్ణయ్య, రెడ్డిపల్లి సర్పంచ్ సురేంద్ర యాదవ్, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ మహిళా విభాగం డిప్యూటీ చైర్ పర్సన్ బండారు సుచరిత, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ హరీష్ రెడ్డి, తిరుపతి జిల్లా చైర్మన్ శంకర్ సుజిత్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు శ్రీనివాసులు, ఎం.లీలావతి, వినోద్ కుమార్, నాగరత్నం, షర్మిలదేవి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న భూహక్కు, భూరక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన ఆర్డిఓ.

విశాలాంధ్ర - నాయుడు పేట : నాయుడుపేట మండల పరిధిలో కాపులూరు, కూచివాడ గ్రామాలలో మంగళవారం సూళ్లూరుపేట ఆర్డిఓ చంద్రముని నాయుడుపేట తాసిల్దార్ రాజేంద్ర తో కలిసి జగనన్న భూహక్కు భూరక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు.రెండు గ్రామాలలో రీసర్వే బాగంగా జగనన్న భూహక్కు భూరక్ష 2020 స్టోన్ ప్లాంటేషన్ రెవిన్యూ డివిజినల్ అధికారి తనిఖీ చేసి తగిన సూచనలు చేసారు.ఎటువంటి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పాక్షికంగా రీసర్వ్ నిర్వహించాలని ఆయన రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల రెవెన్యూ కార్యదర్శిలు, క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లింక్ రోడ్లకు రింగ్ రోడ్లకు తేడా తెలియని ఎమ్మెల్యే

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎద్దేవా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మదుసూదన్ రెఢి కి లింక్ రోడ్లకు లింక్ రోడ్లకు తేడా తెలి యదని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజ లు వెర్రి వాళ్ళ కాదని... తన తండ్రి ఏమి చేయకుంటే ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎలా గెలిపిస్తారని ఆయన ప్రశ్నించారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఏమీ చేయలేదని... తానే అభివృద్ధి చేస్తున్నట్టు బియ్యపు మదు గొప్ప లు చెప్పడం హాస్యాస్పదమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని కలిపే రోడ్లను లింకు రోడ్లనీ... హైదరాబా దులో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి బినామీ పేర్లతో కొన్న భూముల చుట్టూ ఉన్న రోడ్లను రింగ్ రోడ్లు అంటారని ఎద్దేవా చేశారు. తన తండ్రి, తాత, చివరికి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడుని కూడా ఏకవచన పథకాలతో ఎమ్మెల్యే దూషించడం దుర్మార్గం అన్నారు. ఎమ్మె ల్యేకు మతి భ్రమించి అవాక్కులు చెవాకులు పేలుతున్నారని అన్నారు. ఎమ్మెల్యేకి మతిభ్రమించిందని పిచ్చి ఆసుపత్రిలో చేర్పాల్సిన అవసరం ఉందని విమర్శిం చారు. ల్యాండ్, సాండ్ అక్రమ వ్యాపా రాలకు ఎమ్మెల్యే అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. అదే తన తండ్రి హయాంలో గంజాయి అంటే శ్రీకాళహస్తి ప్రజలకు తెలియని విధంగా ఉండేదని... నేడు టీ దుకాణాల్లో సైతం గంజాయి దర్శనం ఇస్తోందన్నారు. తాను అందుబాటులో లేనని... ఎమ్మెల్యే ఒక్కరే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్నట్టు చెబుతున్నారన్నారు. తాను చాలా పేదవాడని ఓసారి.. ఎమ్మెల్యే తాత ముత్తాతలు వెంకటగిరి రాజాకి అప్పు ఇచ్చినట్లు శ్రీమంతులు అన్నట్టు ఓసారి ఎమ్మెల్యే చెప్తున్నారని గుర్తు చేశారు. దీన్ని బట్టి చూస్తే ఎమ్మెల్యే మతిస్థిమితం కోల్పోయారని ఆయన అభిప్రాయపడ్డారు. ఇకపై తన కుటుంబ సభ్యులను ముఖ్యంగా మరణించిన వారిని అసభ్య పదజాలంతో దూషిస్తే తాను కూడా ఎమ్మెల్యే చేసే చీకటి పనులపై నోరు విప్పాల్సి వస్తుందన్నారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో తన తండ్రి చేసిన అభివృద్ధి పథకాల వద్ద సెల్ఫీలు దిగి ,ఎమ్మెల్యే ఏమి అభివృద్ధి చేశారు ఎమ్మెల్యే గారు అంటూ సవాల్ విసరడంతో ఎమ్మెల్యే కి ఓటమి భయం పట్టుకుందన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని... ఆయనకు తప్పకుండా ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీడీపీ నాయకులు గాలి చలపతి నాయుడు, దశం దాచారి, రెఢివారి గురవారెడ్డి, నియోజకవర్గ నాయకులు ప్రకాష్ నాయుడు, చెంచయ్య నాయుడు, విజయ కుమార్, బీసీ సెల్ నాయకులు డ్రైవేల్ రెడ్డి, ముని రాజా యాదవ్, భాస్కర్ గౌడ్, ఆర్ముగం, పోలూరు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ తోనే జ్యోతిరావు పూలే కలల సాకారం: మిద్దెల హరి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే మహాత్మా జ్యోతిరావు పూలే కలల సాకారం సాధ్యమని ఆప్కో మాజీ డైరెక్టరు, వైసీపీ నేత మిద్దెల హరి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం నగరివీధిలో గల మిద్దెల హరి యువసేన కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మిద్దెల హరి ముఖ్య అతిథిగా హాజర య్యారు. జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకల సందర్భంగా ఏనుగులగుంటకు చెందిన కాకి దీప అజయ్ కుమారుడు కాకి ఓంకార్ పుట్టుకతోనే గుండె సంబం ధిత వ్యాధితో బాధపడుతున్న బాలునికి రూ.5వేలు విరాళంగా ఇచ్చారు. ఈ సంద ర్భంగా మిద్దెల హరి మాట్లాడుతూ... సామాజికవేత్తగా, సంఘసంస్కర్తగా, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడి నవస మాజ స్థాపన కోసం అహర్నిశలు పోరాడిన వ్యక్తి మహాత్మా పూలే అని కొనియాడారు. అంతేకాకుండా అణగారిన వర్గాల వారంతా విద్యావంతులు కావాలని ఆయన ఆశించారన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి సిటీ, రామచంద్రాపురం, దక్కిలి, బాలాయపల్లి, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, సదుం, సోమల, శాంతిపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

అందరివాడు రవికుమార్

- అచ్చం నాయుడుకి వివరించిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - కార్వేటినగరం : తెలుగు తమ్ముళ్లు కలిసి తోటి రవికుమార్ కు జీడి నెల్లూరు టికెట్ ఇస్తే గెలిపించుకుంటామని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చం నాయుడికి విజయవాడ మంగళగిరి టిడిపి కార్యాలయంలో మంగళవారం కలిసి వివరించారు. తోటి రవికుమార్ గతంలో కార్వేటి నగరం మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా మండలంలో ప్రజల ఆదరాభిమానాలను పొందడం జరిగిందన్నారు. అదేవిధంగా సౌమ్యుడు, యువకుడు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తిగా అభివర్ణించారు. ప్రజల ఆదరాభిమానాలు మెండుగా ఉందని వివరించారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి ని ఢీకొట్టే సత్తా ఉందని తెలుగు తమ్ముళ్లు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చం నాయుడుకి వివరించారు. అనంతరం రవికుమార్ బయోడేటాను పరిశీలించారు. వారం రోజుల్లో ఫోన్ సమాచారం వచ్చిన వెంటనే టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుని కలవాల్సి ఉంటుందని తెలియజేసినట్లు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు. విజయవాడకు వెళ్ళిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, కీడు నెల్లూరు బిసి సెల్ అధ్యక్షులు రవి,టిడిపి నాయకులు సోమశేఖర్ యాదవ్, కే ప్రసాద్, మునికృష్ణ, సుబ్బరాయులు, దాసరి గణేష్, సోము చంద్రమోహన్, చంగల్ రాయులు,, హేమంత్ కుమార్ రెడ్డి తెలుగు తమ్ముళ్లు. తదితరులు ఉన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి: టిడిపి

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పట్టణ మండల నాయకులు కార్యకర్తలు మంగళవారం రోజున పట్టణంలోని విద్యుత్ ట్రాన్స్కో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ నాలుగు సంవత్సరాల కాలంలో దాదాపు 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు భారం మోపడం జరిగిందన్నారు దీనివలన సామాన్యులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు అంతేగాక కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో రైతును నట్టేట ముంచే విధంగా బోర్లకు మీటర్లు బిగించే జీవోను తీసుకొని రావడం జరిగిందని ఈ జీవోను దేశవ్యాప్తంగా ఉన్న 12 రాష్ట్రాలు వ్యతిరేకించి వాళ్ళ రాష్ట్రాల్లో అమలు చేయలేదన్నారు కానీ మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 4000 కోట్ల నిధులకు కక్కుర్తి పడి రైతుల మెడలకు ఉరితాడు బిగించే విధంగా మన రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతున్నది అన్నారు పక్క రాష్ట్రం తెలంగాణ సైతం ఈ జీవోను వ్యతిరేకించినప్పటికీ మన రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతున్నది అన్నారు బోర్లకు ఇతరులు బిగిస్తే రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది రైతులు ఆత్మహత్య చేసుకునే అవకాశం ఉందని తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలనీ మోటార్లకు మీటర్లు బిగించే అంశం పై వెనుక తగ్గాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీకాంత్ సివిరెడ్డి పోలీస్ గిరి సుబ్రమణ్యం రాజు దేశాది ప్రకాష్ రామయ్య గంగులప్పా మాధవరెడ్డి ప్రసాద్ స్వామి వెంకటస్వామి అంజిరెడ్డి రాగానివల్లి సమీపతి యాదవ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభ మైన వసంతోత్సవాలు



విశాలాంధ్ర - కార్వేటినగరం: రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం వసంతోత్సవాలను టీటీడీ ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి తోమాల, పంచాగశ్రవణం వంటి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం 2.30 నుంచి 9.30 గంటల నడుమ ఉత్సవ మూర్తులకు వేద పండితులు వేద మంత్రాల నడుమ స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ సమర్పణ చేపట్టారు. అనంతరం అలంకార మండపానికి స్వామి వార్లను వేంచేసి పట్టువస్త్ర, సుగంధభరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి తిరుచి వాహనంపై ప్రతిష్ఠించి గ్రామ వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 8.45 గంటలకు వేదు పండితులు స్వామివారిని జోల పాటలతో ఏకాంత సేవ నిర్వహించి పవళింప చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మోహన్, సూపరింటెండెంట్ రమేష్బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్,వేదపండితులు గోపాలాచారి, టీటీడి సిబ్బంది భక్తులు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: -పట్టణంలోని ముడెప్ప సర్కిల్ నందు బీసీ ఎస్సీ ఎస్టీ నాయకుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మంగళవారం రోజున ఘనంగా జరిగింది ముందస్తుగా బడుగు బలహీన వర్గాల వారు ఆయన విగ్రహమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని బీసీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ నాయకులు కృష్ణమూర్తి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే దేశంలో అసమానతలు తొలగించిన మహా నాయకుడిగా బడుగు బలహీన వర్గాల కోసం నిత్యము పోరాటం చేసిన విప్లవ వీరుడుగా అభివర్ణించుకోవాలని తెలియజేశారు దేశవ్యాప్తంగా అనేకమంది ఎస్సీ బీసీ గిరిజనులకు విద్యాభ్యాసాన్ని బోధించిన మహా వ్యక్తి అని కొనియాడారు ఆయన జన్మదిన వేడుకలు జరుపుకోవాలని చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ సభ్యులు పాల్గొన్నారు.

జగనన్నతోనే మన బంగారు భవిష్యత్తు

- మున్సిపల్ చైర్మన్ హలీం భాష

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని పలు వార్డులలో మంగళవారం రోజున మున్సిపల్ చైర్మన్ హలీం భాష జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా తిరుగుతూ జగనన్న స్టిక్కర్స్ ప్రజల మద్దతు తో అంటించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతూ వార్డులో ఎక్కడికి వెళ్లినా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలతో ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారన్నారు ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమానికి వాడ వాడ లో ప్రజలు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు అంతే గాక జగనన్నే తోనే మాకు బంగారు భవిష్యత్తు అని ప్రజలే జేజేలు పలుకుతున్నారన్నారు అలాంటి ప్రభుత్వ పాలనకు రాబోయే 2024 ఎన్నికల్లో ప్రజలంతా అండగా ఉండాలని కోరుతున్నాను అదే విధంగా నియోజకవర్గ పరిధిలో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికి ప్రజలంతా మద్దతు తెలపాలని కోరారు జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం కార్యక్రమాన్ని వార్డులలో కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు విస్తృతంగా నిర్వహించి ప్రజా మద్దతు కూడగట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్టీ నాయకులు కన్వీనర్లు గృహ దారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు తులసి రెడ్డిని కలిసిన సాజిద్ అలీ

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మీడియా కోఆర్డినేటర్ తులసి రెడ్డిని పులిచెర్ల మండలం కల్లూరు కు చెందిన పుంగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ సమన్వయకర్త సాజిద్ అలీ కలిశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర దేశ భవిష్యత్తు సాధ్యమవు తుందని రాహుల్ గాంధీ నాయకత్వంలో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు.

జ్యోతిరావుపూలే ఆశయ సిద్ధికి కృషి చేద్దాం: కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయసిద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కలెక్టర్,జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, స్థానిక ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు,నగరపాలక సంస్థ మేయర్ ఆముద,జెడ్పి వైస్ చైర్ పర్సన్ రమ్య, రాష్ట్ర మొదిలియర్ కార్పొరేషన్ చైర్మన్ సురేష్,చుడా చైర్మన్ పురుషోత్తమ్ రెడ్డిల తో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే గారి 196వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు మహాత్మ జ్యోతిబాపూలే గారి జయంతి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.మహాత్మా జ్యోతి బా పూలే గారి స్ఫూర్తితో ప్రతిరోజు అందరం గుర్తు చేసుకుంటూ పనిచేయడం జరుగుతుందన్నారు. ఆయన నేర్పిన పాఠాలు, బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్ఫూర్తి గా తీసుకొని అధికారులు, ప్రజా ప్రతినిధులు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు .జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ అట్టడుగు బడుగు బలహీన వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు మహాత్మ జ్యోతిబా పూలే గారని తెలిపారు. మహిళ వికాసానికి మహిళలు చదువుకొని ముందుండాలన్న ఉద్దేశంతో భారతదేశంలోని మొట్టమొదటి గా మహిళలకు స్కూలు కల్పించి వారికి విద్యాభ్యాసం చేయడానికి మహాత్మా జ్యోతి బా పూలే తన సతీమణిని ఉపాధ్యాయురాలుగా నియమించిన నాయకుడు జ్యోతిబా పూలేని తెలిపారు. చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిబా పూలే గారిని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగంలో బీసీలు కూడా సమాన హక్కులు కల్పించిన నాయకుడు జ్యోతిబా పూలే గారిని తెలిపారు. ఈరోజు దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా జ్యోతిరావుపూలే గారి196వ జయంతిని ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.నగరపాలక సంస్థ మేయర్ ఆముద మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువు ఎంతో అవసరమని గుర్తించి మొదటిసారిగా మహిళలకుకొరకు పాఠశాలల ఏర్పాటు చేసిన ఘనత మహాత్మ జ్యోతిబా పులే గారి కే దక్కిందన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు కూడా మహిళల పేరుతోనే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర మొదిలియర్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్ మాట్లాడుతూ భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి బీసీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అంతకు ముందు పట్టణంలోని పి సి ఆర్ సర్కిల్ నందు ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి196 వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్, మేయర్,ఎమ్మెల్యే, జడ్పీ వైస్ చైర్ పర్సన్,చుడా ఛైర్మన్, రాష్ట్ర మొదిలి యార్ కార్పొరేషన్ ఛైర్మన్, బీసీ నాయకుల తో కలసి మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, వివిధ జిల్లా శాఖల అధికారులు బీసీ సంఘాల నాయకులు మరియు వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిఎంసీయూ ఎపియం పనితీరుపై విచారణ

- విచారణ నివేదిక డిఆర్డీఏ పీడీకి అందిస్తాం: డీపీఎం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండల కేంద్రంలో వైఎస్సార్ క్రాంతి పథం డీఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలశీతలీకరణ కేంద్రంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ధనంజయ రెడ్డి పని తీరుపై డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి విచారణ కు ఆదేశించారు.ఈ క్రమంలో మంగళవారం డిపియం వై ఎస్ రవికుమార్ ,జిల్లా డైరీ ఎపియం హేమ,డిఎంజి చిన్ని ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో విచారణ జరిగి ంది.అధికారులు విధులకు సక్రమంగా హాజరుకాకుండా బిఎంసీయూ ని గాలికొదిలేసిన విషయమై ఈనెల 10వతేదీ సోమవా రం విశాలాంధ్ర దినపత్రికలో "నష్టాల్లో వెదురుకుప్పం బిఎంసీయూ" అన్న శీర్షిక లో వార్త ప్రచురితమైన విషయం విదితమే.ఈ క్రమంలో పాలశీతలీకరణ ద్వారా ఆదాయం పెంచి మండల మహిళా సమాఖ్య అభివృద్ధి పథంలో నడిపించాల్సిన భాధ్యతలు ఉన్న ఏపియం నెలల తరబడి ఉద్యోగానికి సక్రమంగా రాకపోవడంతో నష్టాల బాట అనివార్యం అయింది.దీనిపై జిల్లా అధికార యంత్రాంగం స్పందించింది. ఈ విషయయం పై స్థానిక వెలుగు కార్యాలయంలో 2 గంటల సేపు విచారణ జరిగింది.అనంతరం విచారణకు వచ్చిన అధికారులు మీడియా తో మాట్లాడడానికి నిరాకరించారు.ఆరోపణలు ఎదురుకుంటున్న అధికారి రాజకీయ పలుకుబడి దర్పానికి వెరసి విచారణ తూతూ మంత్రంగా విచారణ కొనసాగిందని, విఐపీ లాంఛనాలతో డిపియం రవికుమార్ ,విధులకు దుమ్మా కొట్టిన ఎపియం ను పక్కనే కూర్చోబెట్టుకుని మాటా మంతి తో గడిపేసారని సిబ్బంది చెప్పారు.ప్రధానంగా బిఎంసీయూ నష్టాల పై ,నిర్వహణ పై విచారణకు ఆదేశిస్తే కనీసం బిఎంసీయూ వైపు కన్నెత్తిచూడకుండా వెలుగు కార్యాలయంలో కూర్చుని విచారణ కానిచ్చేసారని సమాచారం.మహిళసమాఖ్య నుంచి బిఎంసీయూ నష్టాల వివరాలు మీడియా కు ఇచ్చిన వారు ఎవరు అని సిబ్బంది పై విచారణ అధికారి ఆగ్రహం వ్యక్తం చెయ్యడం కొసమెరుపు.విచారణ నివేదిక డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కి అందిస్తామని చెప్పారు.

ప్రతిభావంతులకు ద్విచక్ర వాహనాలు పంపిణీ: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక ఎమ్మెల్యే కార్యాలయము నందు మంగళవారం సాయంకాలం ప్రతిభావంతులకు 10 ద్విచక్ర వాహనాలను పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పలమనేరు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతిభావంతులకు 10 ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయడం చాలా సంతోషమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మాజీ టౌన్ కన్వీనర్ మండి సుధా,వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

- గ్రీన్ అంబాసిడర్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ .శ్రీరాములు డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు: స్వచ్ఛభారత్ పారిశుద్ధ్య కార్మికులకు మండల జీతా చెల్లించాలని గ్రీన్ అంబాసిడర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్, స్వచ్ఛభారత్, హరితరాయబార్ల పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని చిత్తూరు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధికారి షణ్ముఖ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. శ్రీరాములు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో స్వచ్ఛభారత్ పేరుతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అనారోగ్యం పాలు కాకుండా ప్రజల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుతూ పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు చాలా మండలాల్లో జీతాలు సక్రమంగా చెల్లించకపోవడంతో ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా చాలా నెలలుగా నెలలుగా పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు పారిశుద్ధ కార్మికులకు జీతాలు రాకపోవడం చాలా దురదృష్టకరమన్నారు ఇప్పటికైనా ఆయా మండల అభివృద్ధి అధికారి జోక్యం చేసుకొని ఆయా గ్రామ సర్పంచ్ చర్చించి జీతాల సక్రమంగా చెల్లించి ప్రజా ఆరోగ్యం కాపాడాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో పోరాటాలకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు, దాసరి చంద్ర, పి. రఘు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో 7. 21 లక్షల రూపాయలు లబ్ది

విశాలాంధ్ర - కుప్పం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యకరమాన్ని ఎమ్మెల్సీ భరత్ కుప్పం మండలం, చెక్కునత్తం పంచాయతీ గౌడప్పనూరు, పెద్దబొగ్గుపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు ఎమ్మెల్సీ భరత్ వెళుతూ వారితో మమేకం అయ్యి వారి కష్టసుఖాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో మీ సంక్షేమం కోసం వాలంటీర్ వ్యవస్థ మీ తలుపు తడుతోంది అని అమ్మ ఒడి, విద్య దీవెన, వసతి దీవెన, పక్కా వైఎస్సార్ గృహాలు, పెన్షన్ల పంపిణీ, చేయూత లాంటి మహోత్తర పథకాలను తీసుకొచ్చి ప్రజలకోసం పాటుపడుతున్నారని అన్నారు. చెక్కునత్తం గ్రామానికి చెందిన గోవిందప్ప కుటుంబం జగన్ మోహన్ రెడ్డి సీఎం గా పరిపాలన కొనసాగించిన మూడున్నర ఏళ్లలో 7 లక్షలా 21 వేల 6 వందలా58 రూపాయలు సంక్షేమ పతకాలు ద్వారా లబ్ధి పొందినట్లు తెలిపారు. ఇలాగే వేలాది కుటుంబాలు లబ్ధి పొందాయన్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజలకు ఎల్లపుడూ నేను అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ, జెడ్పీటీసీ, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయం

- ఉషోదయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు చక్రాల ఉష

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని ఉషోదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు చక్రాల ఉష అన్నారు. నెల్లూరు నగరం 50వ డివిజను పరిధిలో గల సంతపేటలో మంగళవారం ఉషోదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు చక్రాల ఉష, రేవతి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా చేశారు. ఈ సందర్భగా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు వేణు, హనీఫ్, లలిత, ఎం.వి.లలిత, సంఘ సంస్కర్త కప్పిర శ్రీనివాసులను, అదేవిధంగా విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, లంచ్ బాక్స్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చక్రాల ఉష మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావ్ పూలే బడుగు బలహీన అణగారిన వర్గాల అభివృధికి ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా స్త్రీ విద్యకోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలు అసమానతలు తొలగించడానికి ఎంతో కృషి చేశారన్నారు. సమసమాజ స్థాపనే ధ్యేయంగా ఆయన పని చేశారని కొనియాడారు. జ్యోతిరావు పూలే జీవితం ఈ దేశ ప్రజలకు ఆదర్శమని, వారి ఆశయాన్ని మనమందరం ముందుకు తీసుకుపోవడమే వారికిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం, లాజర్, ప్రభాకర్ దాసు, శ్రీను, బెన్ని, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రోజుల్లో పక్కాగా ప్రారిశుద్ధ్య కార్యక్రమాలు

విశాలాంధ్ర -చిత్తూరు : ప్రత్యేక రోజుల్లో నగరంలోని ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పక్కాగా చేపట్టాలని నగర కమిషనర్ జె అరుణ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ పీసీఆర్ కూడలి, గాంధీ విగ్రహం కూడలి ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. మహాత్మా జ్యోతిబా పూలే గారి జయంతి పురస్కరించుకొని ఆయన విగ్రహం వద్ద చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రత్యేక రోజుల్లో నగరంలోని నిర్దేశించిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా పారిశుధ్య పనులు చేయించడంతోపాటు.. నిర్దేశించిన ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలన్నారు. పారిశుధ్య పనుల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిభా పూలే

విశాలాంధ్ర - పలమనేరు : అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావ్ పూలే అని తెలుగుదేశం పార్టీ పలమనేరు పట్టణ అధ్యక్షులు బి ఆర్ సీ కుట్టి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని మార్కెట్ కమిటీ వద్ద మహాత్మ జ్యోతి రావ్ జయంతి వేడుకలను మంగళవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూజలు నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్న తితో పాటు అంటరానితనంకుల వ్యవస్థ నిర్మూలన మహిళోద్ధరణకు ఆయనఎంత కృషి చేశారన్నారు. అణగారిన వర్గాలు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసిబీసీలఅభ్యున్నతికి పాటుపడ్డారని గుర్తు చేశారు.అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు సుబ్రహ్మణ్యం గౌడ్, గ్యాస్ నాగరాజు, శ్రీధర్, సుధాకర్, చెన్నరాయప్ప,మదన్, సుబ్బ నాగయ్య, గిరి,కృష్ణారెడ్డి,లోకేష్ ఆచారి, బాబాజాన్,సుబ్బు,మురళికృష్ణ, పర్వీన్, నదీమ్, టీఎన్ఎస్ఎఫ్ మురళి, జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ని కలిసిన హేమంత్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి: చిత్తూరు జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన సగిలి షన్ మోహన్ గారిని వైయస్సార్ యువజన విభాగం చిత్తూరు జిల్లా అధ్యక్షుడు హేమంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం చిత్తూరులోని జిల్లా జిల్లా పరిపాలన కార్యాలయంలో కలెక్టర్ గారిని కలిసి పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ షన్ మోహన్ మాట్లాడుతూ యువత,విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తరపున నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామన్నారు. ఈ సందర్భంగా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు హేమంత్ రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాకి కలెక్టర్గా అతిచిన్న వయసులో షన్ మోహన్ గారు నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన యువతకు ఆదర్శప్రాయం అని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో ప్రభుత్వం నుండి స్కాలర్ షిప్స్, జగనన్న వసతి దీవెన, విద్యాదేవన వంటి పథకాలు అందుతున్నాయని తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఇప్పటికే జాబ్ మేళాలు నిర్వహించి వేలాదిమందికి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని తెలియజేసారు. భవిష్యత్తులో మరింత మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి జాబ్ మేళాలు నిర్వహించేలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం నాయకులు ధరణిష్ రెడ్డి,ముని కుమార్,నిఖిల్ రెడ్డి, వరుణ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



పలమనేరు - విశాలాంధ్ర : స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం నందు మంగళవారం జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జ్యోతిబా పూలే చేసిన సేవలనుపలువురు కొనియాడారు.అదేవిధంగా నేటి యువతరం కూడా ఆయన బాటలో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, మాజీ టౌన్ కన్వీనర్ మండి సుధా, మున్సిపల్ వైస్ చైర్మన్లు కిరణ్, చాన్మా కమల్, స్థానిక కౌన్సిలర్లు బిఆర్సి కుమార్,శ్యామ్ సుందర్రాజ్, నాగరాజ్,శ్యామ్,ఫయాజ్,రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,హేమంత్, కోదండరామయ్య, వైసిపి నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

10 ఎర్రచందనం దుంగలుస్వాధీనం

పలమనేరు - విశాలాంధ్ర : ఓ టాటా సుమోలో 10 ఎర్రచందనం దుంగలుస్వాధీనం చేసుకున్న సంఘటన ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద చోటు చేసుకున్నది. ఎఫ్ ఆర్ వో నయుం కథనం మేరకు వివరాలు... వేలూరు జిల్లా తమిళనాడు ఇరుపరై నాయకనేరి చెందిన రామకృష్ణన్ కుమారుడు ముత్తు(25) ఇతను వృత్తి రీత్యా సుమో డ్రైవర్ గా పనిచేసేవాడు. ఈ నేపథ్యంలో మంగళవారం గంగవరం సమీపంలోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద సుమో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని వాటి విలువ లక్ష 54 వేలు, సుమో విలువ 7 లక్షలు ఉంటుందని తెలిపారు.ముద్దాయిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ సుకుమార్,ఎఫ్ బిఓలు రాధాకృష్ణ, తిరుపతయ్య, ఠాణాదారుభారతి,ఏ బి ఓ తరుణ్, ప్రొటెన్షన్ వాచర్ ప్రకాష్,లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా నమ్మకం కార్యక్రమం

పలమనేరు - విశాలాంధ్ర: స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ వారి సహకారంతో 23వ వార్డు కౌన్సిలర్ శాంతి రమేష్ రెడ్డి వీరు జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీకే జగదీష్, పుణ్యవతమ్మ జగ్గా, ప్రసాద్ రెడ్డి, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరులో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని బీసీ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. చిత్తూరు జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు సంపంగుల వెంకటరమణ, కుమ్మర శాలివాహన జిల్లా బిసి వెల్ఫేర్ కమిటీ సభ్యులు చీమలమర్రిగురు స్వామి, రాయలసీమ బిసి జిల్లా అధికార ప్రతినిధి నారాయణ స్వామి , బీసీ నాయకులు రాజేంద్ర , వెంకటరమణ, నాగభూషణం ,రెడ్డి హబీబ్, షకీల్ ఫయాజ్, షఫీ ,రఫీ ,ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో మహిళ దారుణ హత్య

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు రూరల్ మండలం పరిధిలోని శేషాచల పురంలో సోమవారం రాత్రి మహిళా హత్యకు గురైంది. గ్రామం సమీపంలోని పొలాల వద్ద మహిళా దారుణ హత్యకు గురైనట్లు స్థానికులు గుర్తించి పోలీసుల కు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలాన్ని చిత్తూర్ డిఎస్పి శ్రీనివాస్ మూర్తి పరిశీలించారు. డి.ఎస్.పి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శేషాచల పురానికి చెందిన కస్తూరి భర్త శేషయ్య కొన్ని సంవత్సరాల క్రితం ఆరోగ్యం సరిగా లేక మృతి చెందాడు. ఈ క్రమంలో కస్తూరి శ్రీరాములు అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. అయితే ఇటీవల కస్తూరి మరో వ్యక్తితో చనువుగా ఉన్నట్లు గుర్తించిన శ్రీరాములు సోమవారం రాత్రి కస్తూరిని గ్రామం సమీపంలోని పొలం వద్దకు తీసుకెళ్లి కత్తితో నరికి హత్య చేసి పారిపోయాడు. చిత్తూరు తాలూక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

అణగారినవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక బాలాజీ కాలనీ లోని మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విగ్రహానికి సిపిఐ నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్ మాట్లాడుతూ మహాత్మజ్యోతిరావు పూలే బడుగు ,బలహీన వర్గాల మరియు పేదల అభ్యున్న తికి పాటుపడిన దీనజన బాంధవుడు అన్నారు. ఉద్యమ కర్త, సంఘ సేవకుడు, సామాజిక తత్వవేత్త, అభ్యుదయవాది ,నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ను యువత స్ఫూర్తిగా తీసుకోని , పూలే ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటయూసీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ ,నగర కార్యదర్శి ఎన్.డి.రవి ఏఐఎస్ఎఫ్ నాయకులుఉదయ్,సురేష్,నవీన్నాయకులుపద్మనాభరెడ్డితదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీఆర్‌సీ సేవలు సద్వినియోగం చేసుకోండి

-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆ కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి కోరుకున్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను జాతీయ అధ్యక్షులు ఎంవీఎల్ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మంగళవానం తొట్టంబేడు మండలంలో పలుచోట్ల 'మేలుకో వినియోగదారుడా మేలుకో' గోడ పత్రికలను ఆవిష్కరించారు. తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి గోడపత్రికలు ఆవిష్కరించారు. ఎన్ సీఆర్ సీ ప్రతినిధులు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ప్రజలు ఈ అవకాశం వినియోగిం చుకోవాలని ఆయన కోరుకున్నారు. ఇక తొట్టంబేడు సచివాలయం-1,2లో ఇన్ ఛార్జి ఎంపీడీవో తరుణాక్షరెడ్డి 'మేలుకో వినియోగదారుడా మేలుకో' గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఇక తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ సాయిపూజ, డాక్టర్ లహరి ఈ గోడపత్రికలు ఆవిష్కరించారు. అదేవిధంగా శివనాథపాళెం, సాంబయ్యపాళెం గ్రామ సచివాలయాల వద్ద 'మేలుకో వినియోగదారుడా మేలుకో' గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ సీఆర్ సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ... జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను సేవలు క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలనే ఆశయంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. అందులో భాగంగానే ప్రతి సచివాలయం ఎదుట ఎన్ సీఆర్ సీ సేవా వివరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రజలు, రైతులు ఈ సేవలను వినియోగించుకోవాలని భరత్ రెడ్డి కోరుకున్నారు. వస్తువులు, విత్తనాలు, ఎరువులు, ధాన్యం ఇలా ఏవైనా కొనుగోలు చేసినవుడు మోసపోతే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఇలాంటి వారికి ఎన్ సీఆర్ సీ అండగా ఉంటుందన్నారు. దేశ వ్యాప్తంగా ఈ కమిషను ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్నట్లు ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీ ఆర్ సీ రాష్ట్ర డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, మహిళా విభాగం ఏపీ డిప్యూటీ ఛైర్ పర్సన్ బం దారు సుచరిత, మెడికల్ ఆఫీసరు హరీష్ రెడ్డి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు వేణుగో పాల్ రెడ్డి, రాష్ట్ర పరిశీలకులు వెంకటేష్, ధనశేఖర్, హరి తదితరులు పాల్గొన్నారు.

గోకుల్‌కృష్ణ ఇంజనీరింగ్ కాలేజీలో రక్తదాన శిబిరం



విశాలాంధ్ర - సూళ్లూరుపేట : పట్టణంలోని గోకుల కృష్ణ ఇంజనీరింగ్ కళాశా లలో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షురాలు సుంకర ప్రతిమ ఆధ్వర్యంలో గోకుల్ కృష్ణ ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యం మరియు వారి సిబ్బంది సహకారంతో విద్యార్థుల దాతృత్వ హృద యంతో రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో కాలేజీ ఆవరణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించాను .ప్రస్తుత కాలచక్ర ప్రపంచంలో ప్రకృతి చే ప్రకృతి రీత్యా ఉత్పత్తి చేయు వనితన మును కృత్రిమంగా యంత్రంల సహాయంతో కొంతమేరకు ఉత్ప త్తి చేస్తున్నాము. కానీ నేడు నాడు మనిషి ప్రాణాన్ని నిలబెట్టే ఇంధనం అయిన టువంటి రక్తమును ఒక్క మానవ శరీరం చేత మాత్రమే ఉత్పత్తి చేయబడుతుంది. అట్టి రక్తమును దానం చేసిన రక్తదాతల యొక్క రక్తము ఎక్కడో ఎవరికో ప్రాణ రక్షణకు ఉపయో గించబడుతుంది. ఈ రక్తదానం చేయటం వలన రక్తదాత శరీర ంలో కొంత మేలు చేకూరును. దాతల యొక్క శరీరంలోని కొలెస్ట్రాల్ మోతాదు తగ్గిస్తుంది, కొత్త రక్తమును ఉత్పత్తి చేస్తుంది . ఈ కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు రక్తదానం చేశారు .ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుటకు గోకుల్ కృష్ణ కాలేజ్ ఛైర్మన్ జి. బ్రహ్మయ్య పూర్తి సహాయ సహకారాలు అందించారని రక్తదాతలందరకు సుంకర ప్రతిమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,జి మనోహర్ ,సిహెచ్‌యశోద,గణప్రియ ,కస్తూరయ్య,రెడ్ క్రాస్ మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సంఘ సంస్కర్త, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహా త్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మంగళవారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు శ్రీకృష్ణ చారిట బుల్ ట్రస్ట్, స్నేహ భారత్ ఫౌండేషన్ సంయుక్తంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషన్ బాలాజీ నాయక్ హాజరయ్యారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని పని చేయాలన్నారు. శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి మాట్లాడుతూ... 190ఏళ్ల కిందటే గొప్ప సామాజిక మార్పులు తీసుకు వచ్చి మహాత్మా అనిపించుకున్న ఘనుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్నేహభారత్ శంకర్ మాట్లాడుతూ... సమాజంలోని అన్ని వర్గాల స్త్రీలకు విద్య ను అందించడం... వితంతు వివాహాలను జరిపించడం, పునరావాసం కేంద్రాలు నెలకొల్పడం, కులతత్వానికి వ్యతిరేకంగా ఆయన పోరాటం చేశార న్నారు. సత్య శోధక సమాజ నిర్మాణం, సమాజంలోని బడుగు బలహీన వర్గాలకే కాకుండా, అన్ని వర్గాలకు, సమన్యాయాన్ని నెలకొల్పి ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో అల్లూరయ్య, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి అన్నదానానికి రూ.1.60లక్షలు విరాళం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శ్రీకాళహస్తికి చెందిన కసిరెడ్డి రాఘవరెడ్డి. ఉషాదేవి దంపతుల కుమార్తె డాక్టర్ ప్రీతమ్ రెడ్డి, డాక్టర్ అశోక్ రెడ్డి అనే భక్తులు మంగళవారం రూ. 160లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిది .లో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

అప్రజాస్వామిక అరెస్ట్‌కు ఖండన

విశాలాంధ్ర-చిల్లకూరు: రాష్ట్ర టిడిపిమహిళా ప్రధానకార్యదర్శి అరెస్ట్ ను రాష్ట్ర టిడిపి మహిళా కార్యదర్శి గుండాల లీలావతి మంగళవారం తీవ్రంగా ఖండించారు. ప్రశ్నించినవారిపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం పరిపాటిగా మారింది అని విమర్శించారు. రాబోయే 2024 సాదారణ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం తథ్యమని లీలావతి ప్రకటించారు.

సామాజిక సంస్కరణలకు నాంది పలికి ...

జ్యోతిరావు పూలే మహాత్ముడయ్యారు : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : రెండు దాశాబ్దాల క్రితమే సామాజిక సంస్కరణలకు నాంది పలికి మహాత్మా బిరుదు పొందిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళ వారం ఉదయం మహాత్మాజ్యోతిరావుపూలే 197వ జయంతి సందర్భంగా కలెక్టర్ వారు స్థానిక బాలాజీ కాలనీ కూడలిలో గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి, కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే 197వ జయంతి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఏప్రిల్ మాసంలో ముగ్గురు గొప్ప మహానుభావుల జయంతులు జరుపుకో వడం జరుగుతున్నదని, ఈ నెల 5న డా.బాబు జగ్జీవన్‌రామ్ జయంతి జరుపుకున్నాం నేడు పూలే, 14 న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి జరుపుకోనున్నామని అన్నారు. సమస్యలను ఎదుర్కొని ప్రశ్నించి వాటిని సమా జంలో ప్రశ్నించే తత్వం కల్పించిన వీరి జీవితాలను మనం ఆదర్శంగా తీసుకోవాలని , నేడు మనం ఈ స్థాయిలో ఉన్నామంటే వీరి కృషే అని చెప్పవచ్చని అన్నారు. తన మిత్రుడి పెళ్ళికి వెళ్లి అనేక సమస్యలు ఎదుర్కొని కుల వివక్షతకు గురై సమసమాజ స్థాపనకు సామాజిక సంస్కరణలకు పూనుకున్నారని అన్నారు. సమాజంలో వేర్లూనుకున్నటువంటి బాల్య వివాహాల ద్వారా చిన్నప్పుడే బాలికలను ముసలివారికి ఇచ్చి పెండ్లి చేయడం వారు వితంతువులు కావడం జరిగేదని , కులవివక్షపై పోరాడి, బాల్య వివాహాలను అరికట్టి, తన భార్య శ్రీమతి సావిత్రిబాయిపూలేను చదివించి, పాఠశాల నిర్మించి ఆనాడే బాలికా విద్యకు పునాదులు వేశారని అన్నారు. వీరి జీవితాలను మనం ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస రావు, జిల్లా వెనుకబడిన తరగతుల మరియు సాధికార అధికారి భాస్కర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, జిల్లా రవాణా అధికారి సీతారామి రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

"పూలే" తన గురువని అంబేద్కరే చాటరు: నాయి బ్రాహ్మణులు

విశాలాంధ్ర - తిరుపతి : అందరి శ్రేయస్సు కోరుతూ సంఘసంస్కర్తగా నిలిచిన జ్యోతిరావు పూలే ను రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ అంబేద్కరే తన గురువు అని పేర్కొన్నారని , తిరుమల కళ్యాణకట్ట నాయి బ్రాహ్మణులు కొనియాడారు. పూలే జయంతోత్సవాలలో భాగంగా తిరుపతి బాలాజీ కాలనీలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి తిరుమల కళ్యాణకట్ట ఉద్యోగులు , టీటీడీ బీసీ వెల్ఫేర్ సంఘం మరియు నేషనల్ బిసి వెల్ఫేర్ క్లాసెస్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా టిటిడి మహతి కళాక్షేత్రంలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతోత్సవంలో పాల్గొన్న ఈ నేతలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన , బీసీ వెల్ఫేర్ సంఘాల సభ్యులు ప్రశంసలు మరియు అవార్డులను అందుకున్నారు. ఈ జయంతోత్సవాలలో టీటీడీ బీసీ వెల్ఫేర్ సంఘం మరియు నేషనల్ బిసి వెల్ఫేర్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ .. బాలాజీ జిల్లా అధ్యక్షులు ఎస్ ఎన్ శ్రీనివాస్ , టిటిడి ఎంప్లాయిస్ నేతలు రామచంద్రయ్య , చీరల కిరణ్ , శైలేంద్ర కుమార్ , పావులూరి రవీంద్రబాబు , పవన్ , మునీంద్ర బాబు , వెంకటసుబ్బయ్య (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక యుగానికి స్ఫూర్తి ప్రదాత పూలే : జనసేన

విశాలాంధ్ర - తిరుపతి : ఆధునిక యుగానికి స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతి రావు పూలే నని కొనియాడారు తిరుపతి జనసేన పార్టీ నాయకులు.ఆయన ఆశయసాధనకు పాటు పడేది జనసేన పార్టీయేన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తిరుపతి బాలాజీ కాలనీలోని పూలే విగ్రహానికి మంగళవారం జనసేన పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడారు వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. నాడు ఆ మహాత్ముడు చేసిన కృషి వల్లే నేడు వెనుకబడిన వర్గాల అందరికీ సామాజిక న్యాయం జరుగుతోందని తెలిపారు. పూలే బాటలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పయనిస్తూ.., బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నారని చెప్పారు. భవిష్యత్తులో కూడా మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం తామంతా అంకితభావంతో పని చేస్తామని జన సైనికులు పొద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, ఉపాధ్యక్షుడు బాబ్జి, రాష్ట్ర, పట్టణ నాయకులు కీర్తన, మునస్వామి, సుమన్ బాబు, రాజేష్ ఆచారి, కిరణ్, ముత్యాలు, మణికంత, వినోద్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మంగళ వారం తొట్టంబేడు మండలం పెన్నలపాడు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కయ్యూరి బాలసుబ్ర హ్మ ణ్యం మాట్లాడుతూ... మహిళలకి తొలిసారిగా ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేసి, సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి మూఢన మ్మకాలు, బాల్యవివాహాలు, మూఢాచారాలు, కులవివక్షతల పై పోరాటం చేసి వితంతువులకు ప్రత్యేక ఆశ్రమాలు ఏర్పాటు చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర - తిరుపతి : మంగళవారం ఉదయం బాలాజీ కాలనీ కూడలిలో మహత్మ జ్యోతిరావు గోవిందరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష. ఈరోజు మనం ఆనందంగా స్వేచ్ఛ గా విలాసమైన జీవితాలు గడుపుతున్నామని అంటే పుణ్యాత్ముని త్యాగఫలమే,బడుగు బలహీన అట్టడుగు వర్గాల కోసం పోరాడిన మహెూన్నతమైన వ్యక్తి పోరాటయోధుడు, అనగారిన వర్గాల వీరుడు ఆనాడు చైతన్య మైనటు వంటి మహాపురుషుడు విజ్ఞానవంతుడు మహత్మ జ్యోతిరావు పూలే ఇలాంటి మహనీయులు మనకు ఎంతో ముందుచూపుతో చదువు మనిషికి మహెూన్నతమైన శక్తినిస్తుందని గ్రహించి అనగారిన వర్గాలకు విద్యను అందించడమే ధ్యేయంగా తన జీవిత లక్ష్యంగా మహత్మ జ్యోతిరావు పూలే, భార్య సావిత్రిబాయి పూలేను కూడ విద్యావంతురాలుగా తయారుచేసి ఆమె కూడా మొట్ట మొదటి ఉపాధ్యాయులుగా తయారు చేసిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలే గారిదే కనుక జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మేయర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మేయర్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేరుద్దాం: వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేరుద్దా మని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాం గళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఏపీసీడ్స్ కూడలిలో నిర్వహించారు. ఇందులో భాగంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అభిమానులకు పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిమహాత్మా జ్యోతి రావు పూలేను ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జాడల్లో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. వెనుకబడిన వర్గాలకు నిజమైన స్వాతంత్ర్యం రావాలంటే రాజ్యాధికారం దక్కాలన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాజకీయ పార్టీల వారు బీసీలకు మంచి ప్రాధాన్యత ఇవ్వాలని బాలాజీ ప్రసాద్ రెడ్డి కోరారు. రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవడానికి బీసీలు అందరూ ఏకతా టిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరరెడ్డి, మునెయ్య. రవి యాదవ్, రాజా గౌడ్, హరిబాబు, రాధయ్య, భారతి, మాజీ కౌన్సిలరు రామచంద్ర, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, గురవారెడ్డి, వరయ్య, జీవా తదితరులు పాల్గొన్నారు.

రిలయన్స్ జ్యువెల్స్‌లో తంజావూరు కలెక్షన్

విశాలాంధ్ర - తిరుపతి: భారతదేశంలోని ప్రముఖ ఆభరణాల బ్రాండ్ అయిన రిలయన్స్ జ్యువెల్స్, దాని గ్రాండ్ అక్షయ తృతీయ కలెక్షన్ లాంచ్ - తంజావూరు - ను అందజేస్తోంది. మంత్రము గ్దులను చేసే దేవాలయాలు, రాజ దర్బార్ హాళ్లు, బొమ్మై బొమ్మలు కళాత్మక పూంపుహార్‌షిప్‌ల నుండి ప్రేరణ పొందిన అద్భుతమైన ఆభరణాల సేకరణ గా ఈ కలెక్షన్ నిలుస్తుందని సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ మెగా లాంచ్ ఈవెంట్ ఏప్రిల్ 5 2023 న షాంగ్రి-లా, బెంగళూరులో జరిగిందన్నారు. తంజావూరు సేకరణ ఆభరణాలను ధరించి ర్యాంప్‌ను అలంకరించిన అద్భుతమైన షోస్టాపర్ జాన్వీకపూర్ ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షనగా నిలిచిందన్నారు. ఈ సేకరణలో సాంప్రదాయ, సమకాలీన కలయికతో సహా వివిధ డిజైన్‌లు ఉన్నాయని, ఇవి కస్టమర్‌ల వైవిధ్యమైన అభిరుచి మరియు ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. రిలయన్స్ జ్యువెల్స్ "తంజావూరు" సేకరణ వివాహాల నుండి పండుగ కార్యక్రమాలు మరియు ప్రత్యేక సందర్భాలలో ప్రతి సందర్భంలోనూ సరిపోయే విస్తారమైన సున్నితమైన ఆభరణాలను అందిస్తుందని, ఈ సేకరణలో అద్భుతమైన నెక్లెస్ సెట్‌లు, చోకర్లు, లేయర్డ్ నెక్లెస్‌లు, బ్యాంగిల్స్, బ్రాస్‌లెట్‌లు, చెవిపోగులు, ఉంగరాలు, నడుము బెల్ట్‌లు, మాంగ్టిక్కాస్, ఇయర్ చెయిన్‌లు మరియు మరిన్ని ఉన్నాయని చెప్పారు.

అంగన్వాడీ కేంద్రంలో పలువురు గర్భవతులకు సీమంతం

విశాలాంధ్ర - సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని బీసీ కాలనీలో నడుస్తున్న యానాది అంగన్వాడీ కేంద్రంలో పలువురు గర్భవతులకు సీమంత కార్యక్రమము నిర్వహిం చారు. మంగళవారం అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదమూలం,ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, సురుటపల్లి ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి తదితరుల సమక్షంలో ఐసిడిఎస్ అధికారిని దేవ కుమారి అధ్యక్షతన గర్భవతులకు అంగన్వాడి సిబ్బంది ఘనంగా సీమంతం నిర్వహించారు. ఈ నేపథ్యంలో గాజులు, కుంకుమ,జాకెట్ తదితర పుష్పాదలతో సీమంతాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ఆదిమూలం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను ఏడు మంది గర్భవతులకు అందించారు. తదనంతరం అంగన్వాడీ కార్యకర్తలు సిద్ధం చేసి ప్రదర్శనలో ఉంచిన వివిధ పోషక ఆహార పదార్థాలను ఎమ్మెల్యే ఆదిమూలం పరిశీలించి రుచి చూశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి,అంగన్వాడి కార్యకర్తలు నిర్మల,భాగ్యలక్ష్మి,భువన,అనురాధ, పలువురు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా



మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు కృషి

- ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ కె. శివప్రసాద రెడ్డి -

విశాలాంధ్ర- తిరుపతి : నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ మహాత్మా జ్యోతిభా పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కె. శివప్రసాద రెడ్డి కోరారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిభా పూలే జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శివప్రసాద రెడ్డి మాట్లాడుతూ సమాజంలో కులవివక్ష, అసమానతల నిర్మూలనకు పూలే ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఆయన భారతదేశంలో ప్రముఖ సంఘ సంస్కర్తలలో ఒకరిగా గుర్తింపు పొందారని వివరించారు. సంస్థ ఉద్యోగులందరూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ పిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్ కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, కె. గురవయ్య, పి. అయూబ్ ఖాన్, కె. విజయకుమార్ రెడ్డి, జనరల్ మేనేజర్లు విఆర్ కె రాజు, ఆదిశేషయ్య, మురళి, సత్యనారాయణ, చంద్రశేఖర్, గోపాల కృష్ణ, సంజయ్ కుమార్, రామచంద్ర రావు, పద్మ, శారద, సురేంద్ర రావు, బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు చలపతి, జగదీష్, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి



విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- గర్భం దాల్చిన ప్రతి మహిళ ఆరోగ్య సూత్రాలు పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు కే మాధవి, దివాకర్ లు గర్భవతులకు సూచించారు, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్, సేవ్ ది చిల్డ్రన్, మాన్ దేలేజ్, సంయుక్తంగా గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించి గర్భవతులు పాటించాల్సిన నియమనిబంధనలపై అవగాహన చర్యలు చేపట్టారు. మాన్ దేలైజ్ బృందం వారు గర్భం దాల్చిన మహిళ వైద్య పరీక్షలు నిర్వహించుకోకపోతే జరిగే అవంతరాలపై గర్భవతి హాస్పిటల్ కు వెళ్ళని మొండి వైఖరి పై ఎదుట కనులకు కనువిప్పు కలిగించే నాటకం ద్వారా గర్భవతులు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పించారు,అనంతరం వైద్య అధికారులు మాట్లాడుతూ ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ (పి ఎం ఎస్ ఎం ఎ) వారు ప్రతి నెల 9వ తేదీన గర్భిణీ స్త్రీలందరికీ (2 వ మరియు 3వ త్రైమాసికంలో) వైద్య పరీక్షలు నిర్వహించి నిర్ణీత-రోజుల హామీ, సమగ్ర మరియు నాణ్యమైన ప్రసవానంతర సంరక్షణను అందించ డానికి ప్రారంభించబడింది. గర్భిణీ స్త్రీలకు యాంటెనటల్ కేర్ మామూలుగా అందించబడుతుండగా,(పి ఎం ఎస్ ఎం ఎ) కింద ప్రభుత్వ ఆరోగ్య సౌకర్యాల వద్ద (ఒబిజీవై) నిపుణులు/రేడియాలజిస్ట్/ వైద్యులు ప్రత్యేక " ఎ ఎన్ సి" సేవలను అందిస్తారు .ప్రచారంలో భాగంగా, గర్భిణీ స్త్రీలకు వారి 2వ/3వ త్రైమాసికంలో ప్రభుత్వ ఆరోగ్య సౌకర్యాలలో (పి హెచ్ సి) లు/ "సి హెచ్ సి"లు, ఆరోగ్య సౌకర్యాలు మొదలైనవి) పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో కనీస ప్రసవానంతర సంరక్షణ సేవలు,అందించబడతాయిసింగిల్ విండో సిస్టమ్ సూత్రాలను ఉపయోగించి, ప్రధానమంత్రి సురక్ష మాతృత అభియాన్ క్లినిక్‌లకు హాజరయ్యే గర్భిణీ స్త్రీలందరికీ "ఐ ఎఫ్ ఎ"మరియు కాల్షియం సప్లిమెంట్స్ వంటి కనీస పరిశోధనలు మరియు ఔషధాల ప్యాకేజీ అందించబడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించే సహాయాలు పొందుకోవాలని గర్భవతులకు అవగాహన కల్పించారు, గర్భవతులకు మధ్యాహ్నం భోజనం, పెరుగన్నం, అరటి పండ్లు, పౌష్టికాహారం అందించారు ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ,సుబ్రహ్మణ్యం, పద్మజా కుమారి, మాండలైజ్ ప్రతినిధులు రాంకి ,ఉషాశ్రీ, సేవ్ ది చిల్డ్రన్ బృందం హేమంత్, మునెమ్మ, గీత, పవిత్ర, తులసి, బాలాజీ ,రాజేష్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

విశ్వ చందన్ రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి మహతి కళాక్షేత్రంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో "ప్రపంచ తెలుగు సాహిత్య బ్రహ్మోత్సవాలు"ఏప్రిల్ 9 - 10 తేదీల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 48 గంటల ప్రపంచ రికార్డు కార్యక్రమంలో ప్రపంచ తెలుగు సాహిత్య బ్రహ్మోత్సవాల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు,విశ్వం విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్ యన్.విశ్వ చందన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుభాష సంస్కృతి మరియు మన భారతీయ సంప్రదాయాలకు గుర్తింపుతెచ్చేలా వైభవ భరితంగా తిరుపతి లో ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి అని,తెలుగు సాహిత్య చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించబడేలా 48 గంటల పాటు అనేక సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రపంచ రికార్డులు సొంతం చేసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ చందన్ రెడ్డికి ప్రపంచ తెలుగు సాహిత్య అకాడమీ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ మరియు శ్రీ శ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు తదితరులు జ్ఞాపిక మరియు వరల్డ్ రికార్డు పత్రాని అందించి ఘనంగ సన్మానించారు.

జగనన్నే మా నమ్మకం



విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- మండలంలోని కాటూరు, బి.ఎన్.కండ్రిగ సచివాలయాల పరిధిలో మంగళవారం జగనన్న మా భవిష్యత్తు జగనన్న మా నమ్మకం కార్యక్రమం జెఎసిఎస్ కన్వీనర్ వై జయ చంద్ర నాయుడు కాటూరు, బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీ పరిధిలోని తంగేళ్లపురంలో రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఏప్రిల్ జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు, మండలం జే.సీ.యస్ కన్వీనర్ వై. జయచంద్ర నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కుల మతాలకు అతీతంగా ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశార న్నారు ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గడపగడపకు కరప త్రాల ద్వారా అందించి ఆయన గెలుపుకుకృషి చేయాలన్నారు,గ్రామ సచివాలయంలో నాయకులు, వాలంటీర్లు, గృహసార థులు తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, వాలంటీర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు ముద్రించిన కరపత్రాలు అందజేసి వారి వద్ద నివేదిక తీసుకోవాలని గృహసారథులకు, వాలంటీర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మణినాయుడు, జొన్నల గోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, కాటూరు ఎంపీటీసీ రవి, అశోక్,సచివాలయం కన్వీనర్స్ మురళి, వెంకటేష్,అనిత , వాలంటీర్స్ పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే 197వ జయంతి

విశాలాంధ్ర- పెళ్లకూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. జడ్పిటిసి ప్రిస్కిలా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ వర్గాలకు అతీత ంగా పనిచేసిన వ్యక్తి అని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన ఎన్నో త్యాగాలు చేసి డాక్టర్ అంబేద్కర్ తో కూడా పనిచేయడం జరిగింది. బీసీల యొక్క ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని పిస్కిలా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే సురేష్ బాబు, ఐసిడిఎస్ సిడిపిఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్, ఏపిఎం మునిరాజా, ఐకెపి సిబ్బంది మరియు మండల పరిషత్తు కార్యాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు తాహశీల్దారు కార్యాలయంలో మంగళవారం తాహశీల్దారు అజ్మతుల్లాఖాన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 196 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అంటరానితనం నిర్మూలన , లింగ వివక్ష లేని సమాజం, అందరికీ విద్య కావాలని క్రుషి చేసిన మహనీయుడు పూలే అని , ఆయన ఆశయాలు సాధించడమే ఆయనకు మనం అందించే నివాళి అని పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ అల్లం శ్రీనివాసరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యులు మన్నెం శ్రీనివాసులు, వైఎస్సార్ కాంగ్రెస్ మండల కన్వీనర్ అన్నంరెడ్డి పరంధామ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ వెదనపర్తి మనోజ్ రెడ్డి, ఇవో పిఆర్డి మాణిక్యం, ఆర్ఐ రమ్య స్వాతి, విఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.